VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 107
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
మంగళవారం 2 సెప్టెంబరు 2025

# అసెంబ్లీకి రండి చర్చిద్దాం... వైసీపీకి సీఎం సవాల్

● తెలుగు వారికి పెన్షన్ పరిచయం చేసింది ఎన్టీఆరే ● 30 ఏళ్లక్రితమే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని.. ఏనాడూ విశ్రమించ లేదు ● కూటమి గెలిచాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది ● తప్పును నిలదీసే ధైర్యం ప్రజల్లో రావాలి ● రాజంపేట ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం ●దోబీ ఘాట్ సందర్శించి రజకులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి











**రాజంపేట,కలంకౌంటర్:** ఫేక్ ప్రచారం చేయడం కాదు... అసెంబ్లీకి వచ్చి వివిధ అంశాలపై చర్చించాలని రాజంపేట ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీకి సవాల్ విసిరారు. పేదలకు సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజంపేట మండలం బోయినపల్లిలో సీఎం పర్యటించారు. కిడ్నీ పనిచేయక మంచానికే పరిమితమైన యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి ఆమెకు స్వయంగా పింఛను అందించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ పథకాల లబ్దిదారులతో మాట్లడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అసెంబ్లీకి రాకుండా...సోషల్ మీడియాలో, పత్రికా సమావేశాల్లో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీపై ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "మొన్నటి వం-కూ సిద్ధం, సిద్ధం అంటూ ఎగిరిపడిన 11 మంది వైసీపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి. ఎవరు సంక్షేమం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో తేల్చుకుందాం. ఫేక్ ప్రచారాలతో ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు. క్లైమోర్ మైన్లతో పేల్చినా చలించని నేను ఎవరికీ భయపడను. సూపర్ సిక్స్ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు మొదలు.. బాబాయ్ హత్య,



డోర్ డెలివరీ రాజకీయాలు, కోడి కత్తి డ్రామాలు, గులక రాయి ఎపిసోడ్లు, పులివెందుల-ఒంటిమిట్ట ఎన్నికలు ఇలా దేని పైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. వాళ్లు రక్తం పారించిన సీమలో మేం నీరు పారించాం. సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశాం. రాష్ట్రంలో రౌడీ అన్న వాడు లేకుండా చేశాం. సొంత కార్యకర్తను కారుతో తొక్కించి.. నెపాన్ని మా మీద వేశారు. మామిడి కాయలు రోడ్డుపై తొక్కించి డ్రామాలాడిన వ్యక్తులు మమ్మల్ని విమర్శిస్తున్నారు. మహిళలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తాం." అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పింఛన్ల పంపిణీ దానం కాదు...బాధ్యత..** "పింఛన్ల పంపిణీ దానమో, ధర్మమో కాదు. అది ప్రభుత్వాల బాధ్యత. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పండుగా జరుగుతోంది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి చూశాం. ఇప్పుడు లక్షా 65 వేల మంది అధికారులు కేవలం 3 గంటల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పేదలకు పింఛన్లు అందిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు రూ. 42 వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసం ఖర్చు చేశాం. ఈ సెప్టెంబర్ నెలలోనే పింఛన్ల కింద 63,61,380 మందికి రూ. 2,747 కోట్లు వెచ్చించాం. 1983లో ఎన్టీఆర్ రూ. 30తో పేదలకు పింఛనుకు శ్రీకారం చుట్టారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయ్యాక పెన్షన్ ను రూ. 75కు పెంచాను. 2014 నాటికి రూ. 200 ఉన్న పింఛన్‌ను మళ్లీ ఒకేసారి రూ. 1,000కి పెంచాం. దివ్యాంగులకు రూ. 1500 చేశాం. మళ్లీ 2018లో వృద్ధాప్య, వితంతు పెన్షన్‌ను రూ. 2,000లకు, దివ్యాంగులకు రూ. 3,000 చేశాం. ఐదేళ్లలో పింఛన్లు 10 రెట్లు, దివ్యాంగులకు 12 రెట్లు పెంచిన పార్టీ తెలుగుదేశం." అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**ఫేక్ పార్టీ-ఫేక్ పింఛన్లు..** "గత ప్రభుత్వంలో అవయవాలు సక్రమంగా ఉన్నవారికి కూడా పింఛన్లు మంజూరు చేశారు. వారి పార్టీ కార్యకర్తలకు ప్రజల సంపదను దోచిపెట్టారు. ప్రభుత్వ ధనం దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలో వద్దో ప్రజలే చెప్పాలి. భర్త చనిపోతే భార్యకు పింఛను ఇవ్వని గత పాలకులు విమర్శలు చేస్తున్నారు. అర్హులకు మాత్రమే చెందాల్సిన సంక్షేమం.. అనర్హులకు ఇవ్వొచ్చా? వైసీపీ తీరును ప్రజలు గమనించాలి. తప్పును తప్పు అనే చెప్పే ధైర్యం ప్రజలకు రావాలి. మంచికి అండగా నిలబడాలి. అప్పుడే మాకు మరింత బలం చేకూరుతుంది. ప్రజలే నా బలం...బలగం. వారి కోసం మరింత సంక్షేమాన్ని అందిస్తాం. కూటమి ప్రభుత్వం రాగానే భర్త చనిపోయిన

- 2లో

# వైయస్ జగన్ పులివెందుల పర్యటన

● క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ ● వైఎస్సార్సీపీ శ్రేణులకు వైయస్ జగన్ భరోసా ● క్యాంప్ కార్యాలయంలో ప్రజలతో మమేకం ● ప్రజాదర్బార్ లో కలిసిన వారి యోగక్షేమాలు తెలుసుకున్న వైయస్ జగన్ ●నాయకులు, కార్యకర్తలకు భరోసా





**కడప,కలంకౌంటర్ :** పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క పోలీసు వ్యవస్థనే కాకుండా అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని వైయస్ జగన్ మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేయాలిగానీ.. కీడు చేయకూడదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వైయస్ జగన్ గుర్తు చేశారు. టీడీపీ కూటమి సర్కార్ ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి వైఎస్సార్‌సీపీ నేతులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టుడుమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వైయస్ జగన్ సూచించారు.



# విజన్ ఉన్న నాయకుడు సిబిఎన్


● చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి 30 ఏళ్లైన సందర్భంగా అభినందనలు -:పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి,కలంకౌంటర్ :** చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసి 30 ఏళ్లైన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఆయన దూరదృష్టి, కార్యనిర్వహణ, పరిపాలన దక్షత, క్రమశిక్షణ, నిబద్ధత, కృషి అన్ని తరాలకు ఆదర్శనీయమన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేబినెట్ మంత్రిగా పనిచేయడం గర్వంగా ఉందన్నారు. గొప్ప దార్శనికతతో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. విజన్ 2020 విజయవంతం చేసి... ఇప్పుడు స్వర్ణాంధ్ర విజన్ 2047కి శ్రీకారం చుట్టారని, పీ4 తో పేదరిక నిర్మూలన చేసేందుకు కృషి చేస్తున్న యజ్ఞంలో తాను భాగస్వామిని అయినందుకు ఆనందంగా ఉందన్నారు. అంతేగాక పాలన సంస్కరణలతో పాటు సాంకేతికతను పరిపాలనలో భాగం చేసి అద్భుత ప్రగతికి మార్గం వేస్తున్న



చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు.

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...




Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

# అల్పపీడనంపై ఐఎండీ అప్‌డేట్... ఏపీలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

● బంగాళాఖాతంలో రానున్న 24 గంటల్లో అల్పపీడనం ● ఏపీలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు ● ఉత్తరాంధ్రలోని నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ ● మరో 8 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానల సూచన ● సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక

**అమరావతి,కలంకౌంటర్ :** బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఈ అల్పపీడనం ప్రభావంతో మంగళవారం, బుధవారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ హెచ్చరించింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,



- 2లో

## గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్:** గోవా రాష్ట్ర గవర్నర్ గా టీవీల బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన పూసపాటి అశోక్ గజపతిరాజు ను అశోక్ బంగ్లాలో జిల్లా ఎస్పీ కొన్ని వకుల్ జిందల్ మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకటో తేదీ కె పింఛన్ అందిస్తున్నమంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం... ఎమ్మెల్యేకాగిత





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** పెడన నియోజకవర్గం, బంటుమిల్లి మండలం, ముంజులూరు గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన పింఛన్ నగదును వారికి అందజేశారు. లబ్ధిదారులతో, పాటు స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు ఒకటో తేదీ కల్లా నగదు అందిస్తున్నాం అన్నారు. కేవలం అనర్హుల తొలగింపు ప్రక్రియ మాత్రమే నిర్వహిస్తున్నామని అసత్యాలు నమ్మవద్దని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు గత ప్రభుత్వంలో మంజులూరులో తాగునీటి సమస్యను పట్టించుకోకపోవడంతో మంచి నీటి చెరువులో నీటిని వాడుకోవడానికి కూడా పనికిరాకుండా పోయాయి. మన మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రాగానే పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చొరవతో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి నేతృత్వంలో ఏర్పాటు చేసిన మైక్రో వాటర్ ఫిల్టర్ ద్వారా మంచి నీటిని సరఫరా చేయడం జరుగుతుంద ని ఈ సందర్భంగా కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల నాయకులు కూనపురెడ్డి వీరబాబు, బంటుమిల్లి డీసీ చైర్మన్ బొర్రా కాశీ గారు, గారు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేసి గుప్తా జయంతి సందర్భంగా నోట్ పుస్తకాలు పంపిణీ

### -కందుకూరు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో కేసి గుప్తా జయంతి





**కందుకూరు, కలంకౌంటర్ :** పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ల్ ల ఆధ్వర్యంలో సోమవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కె.సి.గుప్తా జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని బలిజ పాలెంలోని ప్రాథమిక పాఠశాలలో కే సి గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకములు,పలకలు, పెన్నులు, పెన్సిల్లు,బిస్కెట్లు మరియు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ కె.సి. గుప్తా గొప్పతనాన్ని, వాసవి క్లబ్స్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ సెక్రటరీ గాధం శెట్టి మణికుమార్, ట్రెజరరీ కొణిజేటి విజయ్ కుమార్,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య, ట్రెజరరీ పేరూరి లలిత, జెడ్. సి. కొత్తూరి నటరాజకుమారి, ఐ.పి.సి. గుర్రం మంజుల కుమారి,ఆర్.సి. కోట వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్. ఇన్నమూరి శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, గుర్రం అల్లూరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రండి చర్చిద్దాం... వైసీపీకి సీఎం సవాల్

(మొదటిపేజీ తరువాయి)

నెలలోనే పింఛన్లు అందిస్తున్నాం. ఈ నెలలో రూ.3.14 కోట్లతో కొత్తగా 7,872 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 8,10,182 మంది దివ్యాంగ పింఛన్లు, మెడికల్ పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు ఇస్తున్న రూ.6 వేలల్లో రూ.5,550 పెంచింది తెలుగు దేశం ప్రభుత్వాలే. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,20,187 మందికి రూ.101 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 11,986 మందికి రూ.15 కోట్లు అందించడం ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజలకు నిలదీసే స్వేచ్ఛను ఇచ్చాం..** రాష్ట్ర పునర్నిర్మాణం కోసం బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేస్తే ప్రజలు చారిత్రాత్మక విజయం కట్టబెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కొన్ని ఇబ్బందులు వచ్చాయి. 2014-19లో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మన రాష్ట్రంలో చేశాం. 2019 నుంచి గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఐదేళ్లు ప్రజల మొహాల్లో నవ్వులు లేవు. ఏం మాట్లాడలేని పరిస్థితి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ఎమ్మెల్యేలు అయినా సరే...తప్పు చేశారని భావిస్తే...నిలదీయొచ్చు. ఇదే తరహాలో ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మంచి ప్రభుత్వానికి అండగా నిలవాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మించే సంక్షేమం అందిస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నిర్వహించాం. ఎంతమంది పిల్లలున్నా.. తల్లికి వందనం ఇచ్చాం. అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ అమలు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకారుల సేవలో భాగంగా వేట విరామ సమయంలో రూ.20 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనాలు పెంపు, 40వేలకు పైగా సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, రోడ్లపై గుంతలు పూడ్చుతున్నాం. రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తున్నాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**ప్రజా సేవే నా లక్ష్యం..** "సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఇదే రోజున నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను. ఈ కాలంలో నేను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. అయినా వెనకడుగు వేయలేదు.



సమైక్యాంధ్రలో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా, విపక్షనేతగా పని చేశాను. సంపద సృష్టించి, ప్రజలకు సంక్షేమం అందించాననే తృప్తి నాకు ఉంది. రాజంపేటలో నేను కట్టిన దోబీ ఘాట్లు చూసి ఆనందించాను. 25 ఏళ్ల క్రితం ఈ ఘాట్లు నేను కట్టినవే అని వారు చెబితే సంతోషం వేసింది. ఈ 30 ఏళ్లలో ఏనాడు నేను విశ్రమించ లేదు. నిద్ర లేచింది మొదలు మిషన్ తరహాలో పనిచేస్తాను. తెలుగు జాతి అగ్రస్థానంలో ఉందంటే అందుకు టీడీపీనే కారణం. నాడు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వాములం అయ్యాం. నేడు అమరావతి నిర్మాణం చేసే అవకాశం ప్రజలు ఇచ్చారు. ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటే ఉన్న బీసీల రుణం తీర్చు కోలేనిది. అనునిత్యం ప్రజా సేవలోనే ఉన్నాను. పేదల జీవితాల్లో వెలుగులు నింపి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నా." అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**రాళ్లసీమను రతనాల సీమ చేస్తున్నాం..** "రాళ్ల సీమగా మారుతుందనుకున్న రాయలసీమను రతనాలసీమ చేస్తున్నాం. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. కరెంటు లేని పరిస్థితి నుంచి ఇంటిపైనే సౌర విద్యుత్ తయారు చేసే పరిస్థితి తెచ్చాం. పేదరికం నిర్మూలన కోసం వెలుగు తీసుకొచ్చాను. డ్వాక్రా, సాగునీటి , సహకార సంఘాలు ఏర్పాటు చేశాం. చెప్పినట్టే సీమకు కృష్ణా జలాలు తెచ్చాం. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ అమలు చేస్తున్నాం. కియాతో అనంతపురం జిల్లా రూపురేఖలు మార్చేశాం. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్ రంగాలకు సీమను హబ్ చేశాం. గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతుంటే సీమలో నీటి కోసం ఇబ్బందులు వస్తున్నాయి. వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

**జిల్లాల విభజన సమస్యను పరిష్కరిస్తాం..** "రాజంపేటను అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. జిల్లాల విభజనలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని సరి చేస్తాం. రాజంపేట నియోజకవర్గం ప్రజలు ఎన్నికల్లో మాకు ఓటేయలేదు. కొన్ని కారణాల వల్ల రాజంపేట ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు రాలేదు. అయినప్పటికీ రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. కూటమిని ఓడించారు. గెలిచిన వారిని చూసుకోవాలి... వారి సమస్యలు తీర్చాలి. అయినా రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టను... అభివృద్ధి చేస్తాను. 2014లో టీడీపీ ప్రభుత్వమే ఒంటిమిట్ట శ్రీరాముడి ఆలయాన్ని అభివృద్ధి చేసింది. రాజంపేటకు మెడికల్ కాలేజీ కావాలని అడిగారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు అందరికీ సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన చేస్తోంది. పీ4తో పేదరిక నిర్మూలన సాధ్యం చేసి చూపిస్తాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**దోబీ ఘాట్ సందర్శన... షెడ్లు నిర్మించాలని ఆదేశం..** బోయనపల్లిలో దోబీ ఘాట్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై రజకులను అడిగి తెలుసుకున్నారు. దోబీ ఘాట్లలో షెడ్లు నిర్మించాలని రజకులు కోరగా వెంటనే తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే దోబీ ఘాట్ కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా... అధికారులకు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహా జిల్లా ప్రజా ప్రతినిధులు, స్థానిక టీడీపీ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది, బీజేపీది ఫెవికాల్ బంధం

- కాంగ్రెస్-బీజేపీల కుట్రలో భాగమే కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింత
- కాళేశ్వరాన్ని కనుమరుగు చేసి ఆంధ్రాకు నీళ్లు తరలించే ఎజెండా
- మోడీ-బాబు చెప్పినట్టు ఆడుతున్న రేవంత్
- రాహుల్ గాంధీ సీబీఐకి కేసు అప్పగింతపై నోరుమెదపాలి
- రాజకీయ కుట్రతో కేసీఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ నిప్పుల కుంపటే
- బీఆర్ఎస్ నేత , మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**హైదరాబాద్ ,కలంకౌంటర్ :** పైకి కాంగ్రెస్ భజన చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది, బీజేపీది ఎవరూ విడదీయలేని ఫెవికాల్ బంధమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ను కుప్పకూల్చి తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకుతిన్నాలని ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుల కలను సాకారం చేసే కుతంత్రంలో భాగంగానే ఏ మాత్రం తప్పు జరగని కాళేశ్వరం విచారణల పేరుతో బురదజల్లి ఇప్పుడు కేసును సీబీఐ చేతిలో పెట్టి రేవంత్ గురుదక్షిణం సమర్పించుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. కాళేశ్వరాన్ని కనుమరుగు చేసి ఆంధ్రాకు నీళ్లు తరలించే ఎజెండా కూడా ఈ కుట్రలో దాగివుందని జీవన్ రెడ్డి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నిప్పులు చెరిగారు. మోడీ-బాబు చెప్పినట్టుఆడుతున్న రేవంత్ రెడ్డి తెలంగాణ విద్రోహిగా మారారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని పార్టీ క్యాడర్‌కు జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇది కేసీఆర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర మాత్రమే కాదని, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఈ కుట్ర జరుగుతున్నదని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పజెప్పడం అంటే ఆ ప్రాజెక్టును పూర్తిగా మూసేయడమేనని ఆయన విస్పష్టంగా చెప్పారు. నిన్నటిదాకా సీబీఐ గురించి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చాడని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న శక్తులు ఏవో, వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. కాళేశ్వరం కేసును కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా, మరే ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది



లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని, బెదిరింపులు కేసులు తమ పార్టీకి కొత్త కాదని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైనా, త్యాగాలైనా చేస్తామని ఆయన ప్రకటించారు. పొద్దున లేస్తే సీబీఐ బీజేపీ చేతిలో అస్త్రంగా మారి ప్రత్యర్థులను అంతమొందిస్తోందని పదే పదే చెబుతున్న రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై నోరుమెదపాలని డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రతో కేసీఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ నిప్పుల కుంపటిలా మారుతుందని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# అల్పపీడనంపై ఐఎండీ అప్‌డేట్... ఏపీలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే, శుక్రవారం మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, ఏపీఎస్డీఎంఏ కూడా అల్పపీడనంపై అంచనాలు వెలువరించింది. ఈశాన్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న మయన్మార్ తీరం మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది.

## చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా... తెలుగువాడికి అవకాశం వచ్చింది: రేవంత్ రెడ్డి

**తెలంగాణ, కలంకౌంటర్ :** ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపరాష్ట్ర పతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 26 వినతులు..





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.)కు 26 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 25 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, నరేంద్ర లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాగా రిజర్వాయర్ కాలనీ లోని మా ఇంటి వద్ద ఖాళీ లో చెత్త వేస్తున్నారు పరిష్కరించాలని, గొల్లవాని గుంట నందు సీసీ రోడ్లు వేయాలని, భర్త మరణించాడు ఆస్తి పన్ను తన పేరుకు మార్చాలని, ఎస్.జి కాలని లోని మునిసిపల్ స్కూల్ నందు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసి, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని, యు డి ఎస్ సమస్య పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఉపాధ్యాయనగర్ ప్రధాన మార్గంలో ఆక్రమణలు తొలగించాలని, సాయి విష్ణు లే అవుట్ నందు ఆపేసిన డ్రైన్ నిర్మాణం చేయాలని కోరారు. అన్ని పిర్యాదులు ఆయా విభాగాల అధికారులకు పంపామని పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, ఏసిపి లు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి. ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లతో సామాజిక భద్రతకు భరోసా

- అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ
- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో పేదల సామాజిక భద్రతకు భరోసా లభిస్తోందని.. అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).. జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వ సిబ్బందితో ఇంటివద్దకే ఠంచనుగా వచ్చి పెన్షన్లు అందిస్తుండటంపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ చేపడుతున్నామని.. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 2,30,277 పెన్షన్లకు గాను దాదాపు రూ. 99.55 కోట్లు అందించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డీఆర్డీఏ పీడీ



ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు





**తెలంగాణ,కలంకౌంటర్ :** నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం తిరుమలాపూర్ గ్రామంలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి పీఏ జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై రామచంద్రారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. జైపాల్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ సుజాత గుప్తా , రఘుపతీ రెడ్డి , బొగ్గారాపు వరుణ్, ఆకుల రమాకాంత్, కవిత .

